

మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్




మెదక్ జిల్లా నర్సాపూర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభా వేదికలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, వేదికపై బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు



ఆనందంలో విజిల్ వేస్తున్న మహిళ

# జజ్జనకర జనం.. నర్సాపూర్ గులాబీవనం

## ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్

- పోటెత్తిన జనం.. సందడి చేసిన కళాకారులు
- 'గులాబీల జెండలే రామక్క' పాటకు హోరెత్తిన సభ

నర్సాపూర్ గులాబీవనంగా మారింది. తండాలు, పల్లెలు, పట్టణాల తోవలన్నీ నర్సాపూర్‌కే దారితీశాయి. మహిళలు, రైతులు, యువకులు, పండుటాకులు ఉత్సాహంగా తరలిరావడంతో గులాబీ జాతర సాగింది. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్‌సక్సెస్ అయ్యింది. సభకు సబ్బండ వర్గాల ప్రజలు వచ్చి బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపారు. సభలో జై తెలంగాణ.. జైకేసీఆర్ నినాదాలు మార్మోగాయి. కళాకారులు ఆటపాటలతో సందడి చేశారు. 'గులాబీల జెండలే రామక్క' పాట సభలో ఊపును తెచ్చింది. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ఆ పాటకు కాసేపు కాలు కదిపి బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలను ఉత్సాహపరిచారు. నర్సాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఇర్ఫాన్ అలీ బీఆర్‌ఎస్ జెండాతో క్రేన్ పైకి ఎక్కి జైతెలంగాణ అంటూ నినాదాలు చేసి అభిమానాన్ని చాటుకున్నాడు. సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్‌తో సభా ప్రాంగణాన్ని చుట్టేయగా.. బీఆర్‌ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు జైతెలంగాణ, జైబీఆర్‌ఎస్ అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు.

*– సిద్దిపేట (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/మెదక్/నర్సాపూర్/శివ్వంపేట, నవంబర్ 16*





సభలో మాట్లాడుతున్న నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి; నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో సీఎం కేసీఆర్ మాటామంతీ



సభలో రాములక్క పాటకు పాదం కలుపుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ శ్రేణులు





సభలో నృత్యం చేస్తున్న గిరిజన మహిళ





సభలో నృత్యాలు చేస్తున్న కళాకారులు

## నర్సాపూర్.. గులాబీ జోష్

- నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్‌సక్సెస్
- వేలాదిమంది జనంతో కిక్కిరిసన సభా ప్రాంగణం
- సభా ప్రాంగణాన్ని హెలిక్యాప్టర్‌తో చుట్టేసిన సీఎం కేసీఆర్
- కరతాల ధ్వనుల మధ్య సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు

శివ్వంపేట, నవంబర్ 16: సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి గెలుపు కోసం సీఎం కేసీఆర్ గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. నర్సాపూర్ పట్టణంలోని వెల్దుర్తి రోడ్డు మార్గంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు నియోజకవర్గంలోని నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి, వెల్దుర్తి, హత్నూర, చిలిపిచెడ్, మాసాయిపేట, కొల్చారం మండలాల నుంచి 50వేల పైనే జనం, బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివచ్చారు. సభలో కళాకారులు పాడిన 'గులాబీల జెండలే రామక్క' పాటకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి కాసేపు కాలు కదిపి బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలను ఉత్సాహపరిచారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఇర్ఫాన్ అలీ బీఆర్‌ఎస్ జెండాతో క్రేన్ పైకి ఎక్కి జై తెలంగాణ అంటూ నినాదాలు చేసి అభిమానాన్ని చాటుకున్నారు. సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్‌తో సభా ప్రాంగణాన్ని చుట్టేయగా.. బీఆర్‌ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు జైతెలంగాణ, జైబీఆర్‌ఎస్ అంటూ నినాదాలతో సభ మార్మోగింది. సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్ సరిగ్గా 5.32 గంటలకు ల్యాండ్ అయ్యింది. అక్కడి నుంచి బస్సులో సభా ప్రాంగణానికి 5.39 గంటలకు చేరుకొని, 5.45 గంటలకు స్టేజీ పైకి వచ్చారు. 5.48 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభించి 6.21 గంటలకు ముగించారు. సీఎం కేసీఆర్ ప్రసంగం దాదాపు 24 నిమిషాలు సాగింది. అనంతరం కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులకు బీఆర్‌ఎస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



తమ అభిమాన నేత సీఎం కేసీఆర్‌ను చూసేందుకు పంట పొలాల గుండా వస్తున్న ప్రజలు



నర్సాపూర్ సభకు హాజరైన జనంలో ఓ భాగం



క్రేన్ ఎక్కిన అభిమానం



తండోపతండాలుగా సభకు తరలివస్తున్న జనం



నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం